01ATP23F_01ATP23F.qxd 23-01-2024 PM 11:04 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 24 జనవరి 2024 పేజీలు : 04

ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు , జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి,

పుట్టపర్తి టౌన్, జనవరి 23, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగనో మ్రహన్ రెడ్డికి పుట్టపర్తిలో శ్రీసత్యసాయి విమానాశ్రయం నందు ఘనస్వాగతం లభించింది. మంగళవారం ముఖ్యమంత్రి గన్నవరం విమానాశ్రయం నుండి ప్రత్యేక విమానంలో ఉదయం 10:00 గంటలకు సత్యసాయి విమానాశ్రయం చేరుకోగా, ఆయనకు రాష్ట్ర విద్యుత్, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి, హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ దీపిక, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, పుడా ఛైర్మన్ లక్ష్మినరసమ్మ, జిల్లా అగ్రిఅడ్వైజరీ బోర్డు ఛైర్మన్‌ఆవుటా రమణారెడ్డి, పుట్టపర్తి ఎంపిపి ఎ.వి.రమణారెడ్డి, శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధి చలం తదితరులు పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రత్యేక హెలీ కాప్టర్ నందు ఉరవకొండలో డ్వాక్రా మహిళలకు అందించే వైఎస్ఆర్ ఆసరా నాలుగవ విడత మొత్తాల పంపిణీ కార్యక్రమానికి బయలుదేరి వెళ్ళారు. తిరిగి ఈ కార్యక్రమం అనంతరం సాయంత్రి 4:30 గంటలకు ఉరవకొండ నుండి ప్రత్యేక హెలీకాప్టర్‌లో బయలుదేరి పుట్టపర్తికి చేరుకొని 05:00 గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం బయలుదేరి వెళ్ళారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, సత్యసాయి వినామాశ్రయంలో ముఖ్యమంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు.

నా స్టార్ క్యాంపెయినర్లు ప్రజలే..!

బటన్ నొక్కి ఆర్థిక సాయాన్ని మహిళల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తున్న సీయం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి

మెగా చెక్కును ఆవిష్కరిస్తున్న సీయం జగన్

- మోసగాడు చంద్రబాబుకు స్టార్ క్యాంపెయినర్లు చాలా మంది ఉన్నారు
- రుణాలు మాఫీ చేస్తామని చంద్రబాబు మహిళలను మోసం చేశాడు
- అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన మాటకు కట్టుబడి రూ.25,570 కోట్లు ఇచ్చాం
- ఉరవకొండలో జరిగిన ఆసరా బహిరంగ సభలో సీయం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి
- మహిళలకు ఆసరా 4వ విడత సాయం రూ.6,394 కోట్లు బటన్‌కొక్కి జమ
- నన్ను సీయం చేయడానికి కాదు పేదరికం నుండి విముక్తికి ఓటేయాలన్న జగన్
- మోసం చేయడానికి కేజీ బంగారు, బెంజికారు ఇస్తామని కూడా వస్తారని విమర్శ

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త

నాకు స్టార్ క్యాంపెయినర్లు వేరేగా ఎవరూ లేరని రాష్ట్రంలో అమలు జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందుతున్న 80 లక్షల మంది మహిళలు వారి కుటుంబాల్లోని ప్రతి ఒక్కరూ నాకు స్టార్ క్యాంపెయినర్లేనని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఉరవకొండ పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలో భారత్ పెట్రోల్ బంకు పక్కన మంగళవారం అట్టహాసంగా జరిగిన 'వైఎస్సార్ ఆసరా' కార్యక్రమంలో పాల్గొన్న సీయం 7.98 లక్షల స్వయం సహాయక సంఘాల్లోని దాదాపు 78.94 లక్షల మంది మహిళల బ్యాంకు ఖాతాల్లోకి 4వ విడత ఆర్థిక సాయం 6,394.83 కోట్ల రూపాయలను బటన్ నొక్కి జమచేసి మెగా చెక్కును ఆవిష్కరించారు. కలెక్టర్ బి.గౌతమి అధ్యక్షతన జరిగిన సభలో సీయం చంద్రబాబుకు ఆయన అనుకూల మీడియా, వివిధ పార్టీల నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ చెడు మాత్రమే చేసిన చరిత్ర ఉన్న చంద్రబాబుకు ఆయన అనుకూల మీడియా సంస్థల యజమానులతోపాటు పక్క రాష్ట్రంలో ఉండి అక్కడే శాశ్వత నివాసంవున్న దత్తపుత్రుడు ఒక స్టార్ క్యాంపెయినర్ కాగా, బీజేపీలోవున్న చంద్రబాబు వదిన మరొక స్టార్ క్యాంపెయినరని, రాష్ట్రాన్ని విడగొట్టిన పార్టీలో చేరిన వారు కూడా నేడు చంద్రబాబుకు జాకిపెట్టి పైకి ఎత్తుతున్నారని పవన్‌కళ్యాణ్, పురంధరేశ్వరి, తన సోదరి షర్మిలపై వారి పేర్లు ప్రస్తావించకుండా విమర్శలు చేసిన జగన్ బీజేపీలో ఉంటున్న పసుపు కమలాలు కూడా చంద్రబాబుకు స్టార్ క్యాంపెయినర్లే నన్నారు. అమరావతిలో చంద్రబాబు భూములకు బినామీలు తర హాలో వివిధ పార్టీల్లోనూ ఆయనకు బినామీలుగా స్టార్ క్యాంపెయినర్లు ఉన్నా రని వీరు విశ్లేషకులు, మేధా వుల పేరుతో దోచు కోవడం..దోచుకున్నది పంచుకోవడంలో భాగ స్వాములని ఎద్దేవా చేశారు. చంద్రబాబులా నేను స్టార్ క్యాంపెయినర్లను నమ్ము కోనని ప్రజలే నాకు స్టార్ క్యాంపెయినర్ల న్నారు. మంచి జరిగిన ప్రతి ఇంటిలో ఉన్న అక్కచెల్లెమ్మలు నాకు స్టార్ క్యాంపెయినర్లని మీ బిడ్డ మిమ్మల్ని నమ్ముకున్నాడని జరుగబోయే కురుక్షేత్ర సంగ్రామంలో మీరు వేసే ఓటు తనను మళ్లీ ముఖ్యమంత్రి చేయడానికి కాదని పేదరికం నుండి బయటపడటానికని గుర్తుంచుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో అబద్దాలతో మోసం చేయడానికి ఒక్కొక్కరికి కేజీ బంగారం, బెంజి కారు ఇస్తామని కూడా మీ ముందుకు వస్తారని ఎద్దేవా చేశారు.

56 నెలల్లో రూ.2.53 లక్షల కోట్లు నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి

గడిచిన 56 నెలల కాలంలో పార్టీలు రాజకీయాలు చూడకుండా వివక్షకు తావులేకుండా కేవలం అర్హతే ప్రమాణికంగా 2.53 లక్షల కోట్ల రూపాయలను వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందని సీయం జగన్ అన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు మోదలు, ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి వరకు లంచాలు వెళ్లేవని నేడు కులం, మతం, ప్రాంతం, వర్గం, పార్టీలు, వైసీపీకు ఓటు వేశారా లేదా అని చూడకుండా అర్హులందరికీ అత్యంత పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. మాది మహిళల పక్షపాత ప్రభుత్వమన్న జగన్ మహిళల సాధికారత కోసం అమ్మఒడి కింద 57 లక్షల మంది తల్లులకు 26,067 కోట్లు, వైఎస్సార్ ఆసరా కింద 79 లక్షల మందికి 25,570 కోట్లు, వైఎస్సార్ చేయూత కింద 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయసుగల అక్కచెల్లెమ్మలు 31.23 లక్షల మందికి 14,129 కోట్లు, 31 లక్షల మందికి ఇంటిపట్టాలిచ్చి 22 లక్షల ఇళ్లు నిర్మించడానికి దాదాపు 2.70 లక్షల కోట్లు ఇస్తున్నామన్నారు. 31 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు ఇంటిస్థలం, ఇంటి నిర్మాణం ద్వారా ఇస్తున్న ఆస్తి విలువ 2 లక్షల కోట్లకుపైగా ఉంటుందన్నారు. సున్నా వడ్డీ కింది 1.05 కోట్ల మందికి 4,968 కోట్లు, 25.40 లక్షల మందికి విద్యా దీవెన కింద 11,900 కోట్లు, వసతి దీవెన కింద 4,275 కోట్లు, కాపు నేస్తం ద్వారా 228 కోట్లు, ఓబీసీ నేస్తం ద్వారా 1,257 కోట్లు

మిగతా 3లో...

ఉరవకొండలో సీఎం సభ గ్రాండ్ సక్సెస్

- మహిళల నుంచి మంచి స్పందన - సీఎం ప్రసంగాన్ని ఆసక్తిగా విన్న మహిళలు
- సీఎం సభలో నినాదాలు - ఉరవకొండ వైసీపీ నేతలకు క్లాస్

సీఎంకి మెమెంటోను బహుకరిస్తున్న దృశ్యం

అనంతపురం, జనవరి 23 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా ఉరవకొండలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సబ గ్రాండ్ సక్సెస్ అయింది. వైఎస్ఆర్ ఆసరా పథకం కింద నాలుగో విడత డబ్బులను అకౌంట్‌లోకి వేసేందుకు ఏర్పాటు చేసిన ఈ సభలో మహిళలను లభించింది. వైసీపీ ప్రభుత్వంలో 56 నెలల్లో అక్క చెల్లెమ్మలకు మీ బిడ్డ ఏం చేశాడో అంటూ వివిధ పథకాలను సీఎం జగన్ వివరించినప్పుడు ప్రజలు ఆసక్తిగా ఉన్నారు. ముఖ్యంగా మహిళల మొహాల్లో చిరునవ్వులు చిందాయి. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, ఓ దత్తపుత్రుడు, పచ్చ మీడియా చేస్తునన చర్యలపై కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన

మిగతా 3లో...

ఉరవకొండ సభలో సీఎం చెప్పినవన్నీ అబద్దాలే... ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

అనంతపురం, జనవరి 23 ప్రభావార్త బ్యూరో

ఉరవకొండలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభలో సీఎం ప్రసంగంపై, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి ప్రసంగంపై టిడిపి నేత, ఉరవకొండ ఎమ్మెల్యే పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పయ్యావుల కేశవ్ మండి పడ్డారు. అనంతపురం నగరంలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబునాయుడుని

మిగతా 3లో...

రాజధాని నిర్మించలేని చేతకాని దద్దమ్మ సీఎం జగన్

- అక్క అవకాశం అన్నాడు..అందరినీ నిలువునా ముంచాడు - బీసీలకు రాజ్యాధికారం టీడీపీతోనే సాధ్యం
- జయహో బీసీ బైక్‌ర్యాలీలో మాజీ మంత్రి పల్లె ధ్వజం

జయహో బీసీ సభలో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి, కార్యకర్తలతో కలిసి బైక్‌ర్యాలీలో పాల్గొన్న పల్లె

నల్లమాడ జనవరి 23 ప్రభాతవార్త,

రాష్ట్రానికి రాజధాని నిర్మించడం చేతకాని దద్దమ్మ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి ధ్వజమెత్తారు. మంగళవారం మండలంలోని యర్రవంకపల్లి నుండి జయహో బీసీ బైక్‌ర్యాలీని ప్రారంభించగా, పెద్దఎత్తున మహిళలు హారతులు, డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. బైక్ ర్యాలీ యర్రవంకపల్లి నుంచి ప్రారంభించగా కొత్తపల్లితాండా, రెడ్డిపల్లి, కమ్మవారిపల్లి, ఎన్.ఎనుములవారిపల్లి, నల్లమాడ క్రాస్, రాగానిపల్లి, గోపేపల్లి, రామాపురం, బొగ్గలపల్లి, పులగంపల్లి, కురుమాల, చౌటకుంటపల్లి, నల్లమాడ,బాసంవారిపల్లి, నల్లమాడ ఆర్‌టీసీ బస్టాండ్ వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డితో పాటు జిల్లా ప్రధానకార్యదర్శి అంబికాలక్ష్మినారాయణ, సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి జనసేన పార్టీ సమన్వయకర్త పత్తి చంద్రశేఖర్,పులివెందుల మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మెన్ పార్థసారధిరెడ్డి,బోయరామాంజినేయులు, అరుణ్‌కుమార్, నియోజకవర్గ నాయకులు వలిపి సోమశేఖర్, శ్యామ్‌బాబులు పాల్గొన్నారు. టీడీపీ నాయకులు మైలే రామచంద్ర నివాసగృహం వద్ద ఏర్పాటు చేసిన జయహో బీసీ సదస్సులో పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 57నెలల కాలంలో బీసీలు, దళితులపై దాడులు అధికమయ్యాయని, నా బీసీలు అంటూ వారికి తీరని అన్యాయం చేసి అన్నీ రంగాల్లో వెనక్కి నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ హయాంలో చంద్రబా బునాయుడు బీసీల ఉన్నతికి కుల వృత్తులకు జీవనోపాధికి పరికరాలు, బ్యాంకు రుణాలు, ఇచ్చి ఆదుకున్నారని, బీసీలు బలహీనులు కాదు బలవంతులే అన్నది తెలుగుదేశం పార్టీ నినాదమని, పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలకు సముచిత స్థానం టీడీపీతోనే సాధ్యమైందన్నారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. వైకాపా పాలన అంతం కావాంటే ప్రజల్లో చైతన్యం, తిరుగుబాటు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడుపుతారని అందరూ అనుకుంటే అందుకు భిన్నంగా ఈ నాలుగున్నరేళ్ళలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టాడన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలపై దౌర్జన్యాలు, అక్రమాలు, భూ దందాలు పెరిగిపోయి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ఇస్తున్నట్లుగా ప్రజలను భ్రమింప చేయడమే చేస్తూ, ఆ ముసుగులో ధరలు పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారం వేశాడన్నారు. ఇప్పటికే పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిందని, మరో సారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశం ఇస్తే రాష్ట్రాన్ని అమ్మేయడం ఖాయమని, ప్రజలకు తెలియకుండనే వారి ఇల్లను కూడ తాకట్టు పెట్టే నైజం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిది అని ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితేనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని ప్రజలు కోరుకుంటున్నట్లు పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలేశంకర, మాజీ ఎంపీపీ బ్రహ్మ నందరెడ్డి, మాజీ కన్వీనర్ కేశవరెడ్డి,సలాంఖాన్, దుద్దుకుంట గెన్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మదుసూదన్‌రెడ్డి, పాపారాయుడు, అబ్బాస్, బుట్టినాగ భూషణం, బాబా వలి, కులశేఖర్‌నాయుడు, రమణారెడ్డి, మంజునాథరెడ్డి, చిట్టిబాల రాజారెడ్డి,పొరకల ప్రకాష్, పరిమళ, వెంకటలక్ష్మి, నళిపి, నరసింహారెడ్డి,రమణ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

27న ఉరవకొండకు చంద్రబాబు రాక

-పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కార్యకర్తలు ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పిలుపు

కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త

ఈనెల 27వ తేదీన శనివారం మధ్యాన్నం 3 గంటలకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు 'రా కదలిరా' కార్య క్రమంలో భాగంగా ఉరవకొండకు వస్తున్నారని పార్టీ నాయ కులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం ఆయన పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారిలోగల భారత్ పెట్రోల్ బంకు ఎదురుగా బహిరంగ సభ నిర్వహించనున్న స్థలాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం తన స్వగ్రామమైన పెద్ద కౌకుంట్లలో ఐదు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయగా వందలాది కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన అంతానికి చంద్రబాబు రాకతో ఉరవకొండ నుండే నాంది పలుకుదామని పిలుపునిచ్చారు. జగన్ నిరంకుశ పాలనలో ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, అంగన్‌వాడీలు, విద్యార్థులు అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపి సుస్థిర పాలన అందించే టీడీపీ ప్రభుత్వాన్ని తెచ్చుకోవడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కోరారు. చంద్రబాబు సభకు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి పెద్దఎత్తున తరలిరావాలన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని నేటి విచ్ఛిన్నకర పరిస్థితుల్లో ఆయన నాయకత్వం ఈ రాష్ట్రానికి చాలా అవసరమని ప్రజలకు చాటిచెప్పుదామన్నారు.

వేపులపర్తిలో శరవేగంగా డ్రైనేజ్,కల్వర్ట్,సీసిరోడ్డులు

బ్రహ్మసముద్రం జనవరి 23 ప్రభాతవార్త,

డ్రైనేజ్ పనులు జరుగుతున్న దృశ్యం

మండంలోని వేపులపర్తి గ్రామంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా డ్రైనేజ్,కల్వర్ట్,సీసిరోడ్డు పనులను కన్వినర్ బసవరాజు అధ్యక్షతన పాలవెంకటాపురం పాలబండ్ల చంద్రశేఖర్ అభివృద్ధిపనులను శరవేగంగా నిర్వహిస్తున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని వేపులపర్తి వైసీపి పాలనలో అభివృద్ధిని చేసిచూపించిన గనత మనముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు.

ముఖ్యమంత్రి సభకు పెద్దఎత్తున వెళ్ళిన కార్యకర్తలు

బ్రహ్మసముద్రం జనవరి 23 ప్రభాతవార్త,

కార్యక్రమంకు వెళ్తున్న దృశ్యం

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉరవకొండలో 4వ విడత అసరా పంపిణీ కార్యక్రమంకు మండల వ్యాప్తంగా వైసీపి కార్యకర్తలు నాయకులు పెద్దఎత్తున వెళ్ళారు. మండలంలోని పిల్లలపల్లి,గోంచిరెడ్డిపల్లినుండి ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి అద్వర్యంలో కార్యకర్తలు పెద్దఎత్తున బయలుదేరిన బస్సుకు జండాఊపి ప్రారంభించారు.వేపులపర్తి గ్రామంలో కన్వినర్ బసవరాజు అద్యక్షతన కార్యకర్తలు నాయకుల కార్యక్రమంకు పెద్దఎత్తున వెళ్ళారు.

ఆలయ నిర్మాణంకు విరాళం..

రాయదుర్గం, జనవరి 23 ప్రభాతవార్త:

విరాళం అందిస్తున్న బండి క్రిష్టప్ప....

మండలంలోని ఆయతపల్లి గ్రామంలో గ్రామ దేవత మారెమ్మ దేవాలయం నిర్మాణంకు వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షుడు బండి క్రిష్టప్ప రూ.5,100లు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి నూతన ఆలయ నిర్మాణంకు అడిగిన తక్షణమే వాల్మీకి సంక్షేమ సేవా సమితి తరుపున విరాళం ఇచ్చినందుకు అధ్యక్షులు, కార్యదర్శి, ఉపాధ్యక్షులు, సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పలు రకాల పుణ్యకార్యాలకు, అన్నదాన కార్యక్రమాలకు, నూతన దేవాలయాల నిర్మాణం, దేవాలయాల అభివృద్ధి పనులకు కుల, మతాలకు అతీతంగా విరాళాలు ఇస్తూ అన్ని సామాజిక వర్గాల వారి మన్ననలు పొందుతున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవా సమితి కార్యదర్శి ఎన్‌టి.సిద్దప్ప, ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్, ఉప కోశాధికారి పైతోట రఘు, సభ్యులు, ఆయతపల్లి గ్రామ ఆలయ కమిటి సభ్యులు రాజన్న, నాయకుల క్రిష్టప్ప, తిప్పేస్వామి, మారెన్న, నాగరాజు, లక్షణప్ప, భీమప్ప పాల్గొన్నారు.

ఘనంగా నారాలోకేష్ బాబు జన్మదిన వేడుకలు...

రాయదుర్గం, జనవరి 23 ప్రభాతవార్త:

పార్టీ కార్యాలయంలలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న తెదేపా శ్రేణులు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబు జన్మదిన వేడుకలను మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌కటచేసి పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ ఆధ్వర్యంలో పార్టీకార్యాలయం నుండి లక్ష్మిబజార్, వినాయకసర్కిల్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున యువత బైక్ ర్యాలీ నిర్వహించారు.

పూలనాగరాజు ఆధ్వర్యంలో...మంగళవారం పట్టణంలోని వినాయకసర్కిల్‌లో మాజీ జడ్పిఛైర్మెన్ పూలనాగరాజు ఆధ్వర్యంలో నారాలోకేష్‌బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్‌కటచేసి పార్టీశ్రేణులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో శివశరణ, గంగాధర, సురేంద్ర, పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు కురుబ హనుమంతు,గిరిమల్లప్ప, లాలేప్ప, పొరాళ్ల పురుషోత్తం, బుదూరుతిప్పేస్వామి, కేపిదొడ్డి నాగరాజు, దానవేంద్ర, ఉస్మాన్, సర్పంచులు రాజశేఖర్, ఆవులదట్ల వన్నూరుస్వామి, జుంజిరాంపల్లి వన్నూరుస్వామి, రామాంజి, పైతోట ఆంజి, ఇనాయత్, మల్లీ, తెలుగు యువత అధ్యక్షుడు కురుబ రమేష్, బాయినేని నవీన్, మారుతి, వాల్మీకి అశోక్, బట్టి తిప్పేస్వామి, దాసరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

రిక్రియేషన్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఆర్‌టి.కాంతరెడ్డి ఎన్నిక....

రాయదుర్గం, జనవరి 23 ప్రభాతవార్త:

ఎంపికైన ఆర్‌టి కాంతరెడ్డి

రాయదుర్గం రిక్రియేషన్ క్లబ్ అండ్ రీడింగ్‌రూమ్ 2024-25సంవత్సరంకు గాను నూతన అధ్యక్షుడిగా ఆర్‌టి.కాంతరెడ్డి ఎంపికైయారు. ఈ మేరకు స్థానిక క్లబ్‌లో జరిగిన సమావేశంలో క్లబ్ సభ్యులు కాంతరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంతరెడ్డితో పాటు ఉపాద్యక్షులుగా మోపూరి వెంకటేష్ రాజు, ప్రధాన కార్యదర్శిగా గాజుల నారాయణ స్వామి, సహాయ కార్యదర్శిగా కె.నాగరాజు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అరవశివప్ప తెలిపారు. ఆర్‌టి.కాంతరెడ్డి అధ్యక్షులుగా ఎంపిక కావడంతో పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

పోరాడి విజయం సాధించిన అంగన్వాడీలకు జేజేలు... సిఐటియు

రాయదుర్గం రూరల్, జనవరి 23 ప్రభాతవార్త:

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని 43రోజుల పాటు పోరాడి ప్రభుత్వ మెడలఉ వంచి విజయం సాధించిన అంగన్వాడీలకు సిఐటియు జేజేలు తెలుపుతున్నదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం ప్రభుత్వంతో పోరాడి విజయం సాధించిన సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయం ఎదురుగా మండల అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. అంగన్వాడీలు ఏర్పాటు చేసిన కేకును సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున కట్‌చేసి వర్కర్లకు అందించారు. ఈ పోరాటం చిరస్థయిగా గుర్తుండిపోతుందని, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల చేస్తున్న సమ్మె పట్ల ఎంత నిరంకుశంగా వ్యవహరించినప్పటికి అంగన్వాడీలు మాత్రం వెనుకడుగు వేయకుండా తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసూనత చేసిన పోరాటంలో ఎట్టకేలకు అంగన్వాడీలు విజయం సాధించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సాంకేతిక అభివృద్ధికి ట్యాబ్లు....

డి.హీరేహాళ్, జనవరి 23 ప్రభాతవార్త:

విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం...

విద్యార్థుల్లో సాంకేతిక అభివృద్ధి పెంపొందించేందుకు, నైపుణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్యాబ్లు పంపిణీ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందని మండల వైకాపా బీసీసెల్ అధ్యక్షులు చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం డి.హీరేహాళ్ మండలంలోని పులకుర్తి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియమ్మ, ఉపాధ్యాయ బృందంతో కలిసి ఆయన 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. 8వ తరగతి నుండి నాణ్యమైన చదువుతో పాటు కంప్యూటర్ నాలెడ్జి కూడా పెరగాలన్న ఉద్దేశంతో రాష్ట్ర సీఎం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన ఈ సదంర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటి ఛైర్మెన్ శ్రీరంగారెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మణ్, వైకాపా నాయకులు కాలవ తిమ్మారెడ్డి, సెకన్నా, ఎస్సీ పరిమేష్, ఎస్. జాంబన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు బయలుదేరి వెళ్లిన వైకాపా నాయకులు...

డి.హీరేహాళ్, జనవరి 23 ప్రభాతవార్త:

సీఎం సభకు బయలుదేరుతున్న వైసీపీ నాయకులు.

అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణంలో జరిగిన వైయస్ఆర్ ఆసరా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు వైకాపా నాయకులు తరలి వెళ్లారు. మంగళవారం డి.హీరేహాళ్ మండలం వైకాపా నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి, పద్మనాభరెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, సర్పంచ్ సుదర్శన్‌రెడ్డి, వైకాపా నాయకుడు అంజిరెడ్డిల ఆధ్వర్యంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు తరలి వెళ్లడం జరిగింది. మండల పరిధిలోని డి.హీరేహాళ్, నాగలాపురం, చెర్లోపల్లి, సోమలాపురం, గొడిశెలపల్లి తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో వెళ్లారు. ఈ కార్యక్రమానికి నాయకులు సర్పంచ్ పరమేశ్వర, నల్లబండ్ల వండ్రప్ప, చిదానందరెడ్డి తదితరులు తరలి వెళ్లారు.

ఆలయ నిర్మాణానికి విరాలం అందజేసిన సర్పంచ్

కంబదూరు,జనవరి 23,ప్రభాతవార్త:

విరాళం అందజేస్తున్న దృశ్యం

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వీరబ్రహ్మస్వామి ఆలయ అభివృద్ధి పనులకోసం ఆ గ్రామ సర్పంచ్ సంధ్యా హరినాథ్ మంగళవారం ఆ అలయ కమీటి నిర్వహకులకు 5వేల రూపాయలు నగదు రూపంలో అందజేశారు.అంతేకాకుండా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమాలను జరిగే మూడు రోజులలో ఆలయ పరిసర ప్రాంతాలలో వివిధ పనులు నీటి వసతి అన్నదానం ఆ ప్రాంతంలో మట్టిని చదును చేయుట,ముళ్లకంపలను తొలగించుటకోసం తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని నిర్వహకులకు ఆయన హామి ఇచ్చారు.ఈ సందర్భంగా దాతకు ఆ ఆలయ కమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

ఊరూరు కాంగ్రెస్ ఇంటింటా కాంగ్రెస్

కంబదూరు,జనవరి 23,ప్రభాతవార్త:

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

మండల పరిధిలోని కోటగుడ్డం, జల్లిపల్లి, కంబదూరు గ్రామాలలో మంగళవారం ఊరూరు కాంగ్రెస్ ఇంటింటా కాంగ్రెస్ అనే కార్యక్రమాన్ని ఆ పార్టీ మండల కన్వీనర్ కోత్తపల్లి ఈరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ఐదు మండలాల నాయకులు,కార్యకర్తలు,రఘూవీరారెడ్డి అభిమానులు వందలాధి మంది హాజరై కాంగ్రెస్ పార్టీ హయాంలో రఘూవీరారెడ్డి ఎమ్మెల్యేగా,మంత్రిగా ఉన్న సమయంలో కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చేపట్టిన అభివృద్ధి పనులపై విస్తృత ప్రచారం చేస్తు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే,ఎంపి అభ్యర్థులను అఖండ మోజార్టితో గెలపించి రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేలా చూడాలని నినాధించారు.విడిపోయిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలన్నా,ఐదు వందలకే గ్యాస్ కనెక్షణ్ కావాలన్నా,2 లక్షల రైతుల రుణాలు మాఫి కావాలన్నా,కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అన్ని చెరువులకు సాగు నీరు వదలాలన్న,అగిపోయిన రైల్వే పనులు కోనసాగాలన్నా ప్రతి ఇంటికి మంచి నీటి కోళాయి ఎర్పాటు చేయాలన్నా,గుంతల యమం అయిన రోడ్లు బాగుపడాలన్నా,నిరుద్యోగ సమస్య తీరాలన్నా హస్తం గుర్తుకే ఒటు వేయాలని చేతులు జోడించి అభ్యర్థించారు.

నాడు నేడు పనులను పరిశీలించిన డివైఇఒ

లేపాక్షి, జనవరి 23 ప్రభాతవార్త

పనులను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలోని నీలం సంజీవరెడ్డి ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జెడ్‌పి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను డివైఇఒ రంగస్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న నాడు నేడు పనులు సంతృప్తికరంగా వున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపటిన నాడు నేడు పనులు నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని ఆయన సంబంధిత గుత్తేదారులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లో జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై సమీక్షించారు. ఇందులో భాగంగా ఎఫ్ఎత్రీ పరీక్షలను కూడా సమీక్షించి అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఎంఇఒ నాగరాజు, కుళ్లాయప్ప, పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా మొత్తం పంపిణీ

లేపాక్షి, జనవరి 23 ప్రభాతవార్త

మండలంలోని గలిబిపల్లి గ్రామానికి చెందిన అశ్వత్థమ్మ ఇటీవల గుండెపోటుతో మృతి చెందింది. ఆమె కుటుంబసభ్యులకు వైఎస్ఆర్ బీమా తాత్కాలిక సాయం కింద 10 వేల రూపాయలు ఆమె కుటుంబసభ్యులకు అందచేశారు. మిగిలిన మొత్తాన్ని కుటుంబసభ్యులు బ్యాంకు ఖాతాకు జమచేయడం జరుగుతుందని సర్పంచు ఆదినారాయణ తెలిపారు. ఈ కార్య క్రమంలో మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, వెల్ఫేర్ అసిస్టెంట్ మంజుల, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా అందచేస్తున్న దృశ్యం

జామియా మసీదుకు నిధులు విడుదల చేయండి

- సిఎంను కోరిన ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక వేణు

హిందూపురం, జనవరి 23 ప్రభాతవార్త

దీపికను ఆశీర్వదిస్తున్న సిఎం చిత్రంలో వేణురెడ్డి

సిఎంకు పుష్పగుచ్ఛం అందచేస్తున్న బలరామిరెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనంతపురం జిల్లా ఉరవకొండ పర్యటన నిమిత్తం మంగళవారం పుట్టపర్తి విమానాశ్రయానికి వచ్చిన సందర్భంగా హిందూపురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఆమె భర్త వేణురెడ్డిలు సిఎంకు పుష్పగుచ్ఛం అందచేసి స్వాగతం పలిపారు. దీపిక తలపై చేయి పెట్టి సిఎం ఆశీర్వదించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ హిందూపురంలో జామియా మసీదు నిర్మాణానికి రావాల్సిన 2.50 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పట్టు రైతులు, కార్మికులకు పెండింగ్‌లో వున్న ప్రోత్సాహక ఇన్సెంటివ్ బకాయిల కోసం వారం రోజులుగా సమ్మె చేస్తున్నారని నిధులు మంజూరు చేయాలని కోరారు. సిఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిసింది. కాగా మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి కూడా సిఎంకు విమానాశ్రయంలో పుష్పగుచ్ఛం అందచేశారు. అదేవిధంగా ఎంపి మాధవ్, ఎంఎల్‌సి ఇక్బాల్ పుష్పగుచ్ఛం అందించగా మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ బైబిల్ అందచేశారు.

ఈ నెలలోనే శ్రీవాల్మీకి ఆలయం ప్రారంభిస్తాం

- కళ్యాణమండపం నిర్మాణంలో అవకతవకలు

హిందూపురం, జనవరి 23 ప్రభాతవార్త

మీడియాతో వాల్మీకి సంఘం నాయకులు

హిందూపురంలో నూతనంగా నిర్మించిన శ్రీవాల్మీకి దేవాలయం ప్రారంభోత్సవంలో కొందరు రాజకీయాలు చేస్తున్నారని ఎట్టి పరిస్థితుల్లో ఈ నెలలో ప్రారంభించి తీరుతామని ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు చోలేమర్రి రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ మూర్తి, వినయ్‌కృష్ణ, తదితరులు స్పష్టం చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కొంతకాలంగా హిందూపురం వాల్మీకి సంఘంలో విభేదాలు తీవ్రమై రెండు వర్గాలుగా చీలిపోయిన విషయం తెలిసిందే. అయోధ్యలో రామాలయం ప్రారంభించిన 22వతేదీన ఇక్కడ కూడా వాల్మీకి ఆలయం ప్రారంభిద్దామని ఈ వర్గం వారు నిర్ణయించి ఏర్పాట్లు చేయగా దీనికి విరుద్ధంగా మరో వర్గం వ్యవహరిస్తూ అవసరమైతే ఘర్షణకు దిగుమతాని హెచ్చరికలు చేయడంతో వాయిదా పడింది. ఈ నేపథ్యంలో వీరు ఈ రోజు ప్రెస్‌మీట్ పెట్టి ఇక ఎవరు అడ్డుకున్న తగ్గేదేలేదని తెగేసి చెప్పారు. వారు మాట్లాడుతూ తాను రాజకీయంగా ఎదగడానికి కుల సంఘాన్ని అడ్డుగా పెట్టుకుంటున్నాడని, వాల్మీకి కళ్యాణమండపం నిర్మాణంలో అవకతవకలకు కూడా అంబికా లక్ష్మినారాయణ పాల్పడ్డారని తీవ్రమైన ఆరోపణలు చేశారు. వాల్మీకి సంఘం అడ్‌హక్ కమిటీ కాల పరిమితి మూడు నెలలు మాత్రమే అని, అలాంటిది వారు దేవాలం నిర్మాణం కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం హాస్యాస్పదమని, వారికి అర్హత ఎక్కడ వుందని ప్రశ్నించారు. ఈ నెల 29,30,31 తేదీల్లో వాల్మీకి ఆలయం ప్రారంభిస్తామని కరపత్రాలు కూడా ముద్రించామని చూపించారు. ఆలయ నిర్మాణంలో నిధుల సేకరణ, ఖర్చు తదితర వివరాలు చూపిస్తున్నామని కళ్యాణమండపం నిర్మాణంలో ఇంతవరకు జమ ఖర్చులు ఎందుకు చూపెట్టలేదని నిలదీశారు. ఈ కార్యక్రమంలో విజయ్‌కుమార్, సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో రక్తదానం

హిందూపురం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త

రక్తదానం చేస్తున్న దృశ్యం

భారతీయజనతాపార్టీ రాష్ట్ర నాయకులు కెవి చలపతి జన్మదినం సందర్భంగా మంగళవారం హిందూపురం జిల్లా ప్రభుత్వాసుపత్రిలో పలువురు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారికి చలపతి చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందచేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టణ బిజెపి నాయకులు, తదితరులు చలపతికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చలపతి, చంద్ర, అశ్వత్థనారాయణ, జగదీష్, రామాంజినేయులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పట్టు రైతులు, రీలర్ల రాస్తారోకో

హిందూపురం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త

రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతున్న రైతులు, రీలర్లు

ప్రభుత్వం నుండి రావాల్సిన ఇన్సెంటివ్ బకాయిలు చెల్లించాలని మంగళవారం పట్టు రైతులు, రీలర్లు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టు రైతులు రీలర్లకు రావాల్సిన ఇన్సెంటివ్ బకాయిలు ప్రభుత్వం స్పందించి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పట్టు రైతులు, రీలర్లు గత వారం రోజులుగా నిరసన తెలుపుతున్నా ప్రభుత్వంలో స్పందన లేకపోవడం బాధాకరమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతులు, రీలర్ల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహప్రతిష్ఠాపనకు విరాళం

హిందూపురం టౌన్, జనవరి 23 ప్రభాతవార్త

విరాళం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం పట్టణంలోని వేలాపురం దండురోడ్డులో ఏర్పాటు చేయనున్న 33 అడుగుల ఏకశిలా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనకు తెలుగుదేశం పార్టీ నాయకులు మంగేష్ 25 వేల రూపాయలను మంగళవారం కమిటీ సభ్యులకు అందచేశారు. విగ్రహం ఏర్పాట్లలో తాను భాగస్వామ్యం కావడం సంతోషంగా వుందని దాత తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మంగేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోండి

హిందూపురం, జనవరి 23 ప్రభాతవార్త

హిందూపురం సమీపంలోని శివమందిర్ ప్రాంతంలో ఉన్న జికె పెట్రోల్ బంక్‌కు సోమవారం సాయంత్రం ఇద్దరు వ్యక్తులు పెట్రోల్ పోయించుకునేందుకు వచ్చి దురుసుగా ప్రవర్తించి దాడికి దిగారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు అశోక్, బంక్ యజమాని చంద్రమోహన్‌యాదవ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాడికి పాల్పడిన వారు అధికారపార్టీకి చెందిన వారు అన్నారు. తాను ఆ సమయంలో పరిగి ఎస్ఐకి ఫోన్ చేయగా వారు అక్కడే తమ ద్విచక్రవాహాన్ని వదిలిపెట్టి వెళ్లిపోయారని, సిసి పుటేజ్‌లను పోలీసులకు అందచేసినట్లు తెలిపారు.

డ్రైవర్స్ డేలో డ్రైవర్లను అభినందిద్దాం.. మధుసూధన్ డిపిటిఓ

పుట్టపర్తిరూరల్, జనవరి 23 ప్రభాతవార్త

బ్యానర్లు విడుదల చేస్తున్న డిపిటిఓ మధుసూధన్

డ్రైవర్ల దే వురన్కరించుకుని బుధవారం జిల్లాలోని అన్ని డిపోలలోను బస్సు స్టేషన్లలో వాహన చోదకుల రోజు డ్రైవర్లను అభినందించే కార్యక్రమం చేపట్టాలని ఆర్టిసి జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి మధుసూధన్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో డ్రైవర్స్ డేకి సంబంధించి బ్యానర్లను ఆయన విడుదల చేశారు. ఆయా డిఓల మేనేజర్లతో సమీక్ష జరిపి కొన్ని సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి బస్టాండ్‌లోనూ డిపోలను డ్రైవర్లను అభినందిస్తూ నవ్వుతూ పలకరిస్తూ గులాబి పువ్వును ఇచ్చిప్రోత్సహించాలన్నారు. డ్రైవర్లు అంకిత భావంతో విధులను నిర్వర్తించి ప్రయాణికులను సురక్షితంగా గమ్యానికి చేరే విధంగా చేస్తున్నందున వారికి ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలపాలన్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు కూడా సాధ్యమైన చోట డ్రైవర్లను చిరునవ్వుతో పలకరించి ఆప్యాయతతో అభినందించాలన్నారు. డ్రైవర్లు తమ వ్యక్తిగత జీవితమును త్యాగం చేస్తూ కఠినమైన వృత్తిని చేస్తున్న డ్రైవర్ల కృషి ఎంతో ఉందన్నారు. అందుకు సాధ్యమైనంత వరకు ప్రయాణికులు విద్యార్థులు డిపోలలో పని చేస్తున్న ఉద్యోగులు వారిని అభినందిస్తే మరింత అంకిత భావంతో డ్రైవర్లు పని చేయడానికి అవకాశ ఉంటుందన్నారు.ంఈ కార్యక్రమంలో పుట్టపర్తి డిపో మేనేజర్ ఇనాయతుల్లాతోపాటు వివిధ డిపోల నుంచి మేనేజర్లు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచు శ్రీనాథ్‌ను పరామర్శించిన గుండుమల తిప్పేస్వామి

గుడిబండ, జనవరి 23 ప్రభాతవార్త

శ్రీనాథ్‌ను పరామర్శిస్తున్న గుండుమల తిప్పేస్వామి

మండల పరి ధిలోని జంబల బండ పంచా యితీ మాజీ సర్పంచు శ్రీనాథ్ ఇటీవల అనారో గ్యంతో బాధప డుతున్నారు. విషయం తెలుసుకున్న మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనాథ్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనాథ్‌కు ధైర్యం చెప్పి తెలుగుదేశం పార్టీ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వీరశైవ సంఘం అధ్యక్షులు దుర్గేష్, టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు బుదిపల్లి జయరామ్, మాజీ ఎంపిటిసి వెంకటేష్, జిల్లా నాయీబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామాంజినేయులు, మాజీ డీలర్ నాగరాజు, మెంబర్ భీమేష్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రవి, టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రంగా యాదవ్, బంగెప్ప, భోజరాజు తదితరులు పాల్గొన్నారు.

మండల వైకాపా సమన్వయకర్తపై నిరాధారమైన ఆరోపణలు చేయడం మానుకోండి

సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా నాయకులు

గుడిబండ, జనవరి 23 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గం వైకాపా సమన్వయకర్తగా నియమితులైన ఈరలక్కప్పపై నిరాధారమైన ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మండల వైకాపా నాయకులు అన్నారు. ఇటీవల మడకశిరలో గుడిబండ సింగిల్ విండో అధ్యక్షులు చంద్రశేఖర్ తదితరులు వైకాపా సమన్వయకర్త ఈరలక్కప్పపై ఆరోపణలు చేశారు. దానికి ధీటుగా గుడిబండ మండలంలోని ఈరలక్కప్ప అనుచరులు మీడియాసమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయానికి కట్టుబడి వైకాపా అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఈరలక్కప్పపై లేనిపోని ఆరోపణలు చేసి వైకాపాకి ద్రోహం చేయొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తిప్పేస్వామి, అశ్వత్, ఎంపిటిసి పాతలింగప్ప, డ

03ATP23_03ATP23.qxd 23-01-2024 PM 11:12 Page 1

యువతకు తేదేపాతోనే భవిత

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి - నారాలోకేష్ జన్మదిన సందర్భంగా వెయ్యి బైకులతో భారీ ర్యాలీ

అనంతపురం అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త

యువతకు తేదేపాతోనే భవిత అని అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా అనంత పురం అర్బన్ నియోజకవర్గంలో వైకుంఠం మధుకర్ చౌదరి ఆధ్వర్యంలో వెయ్యి బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అర్బన్ పార్టీ కార ఆయలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ, రాంగనర్ బ్రిడ్జి, సప్తగిరి సర్కిల్, టవర్‌క్లాక్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు సాగింది. బైక్ ర్యాలీనిను వైకుంఠం ప్రభాకర్ చౌదరి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. అనంత పురంలో యువత, అనుబంధ సంఘాల వేలాది మంది వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఏ ఉత్సాహాన్ని అయి తే పాదయాత్ర ద్వారా కర్యకర్తలకు ప్రజలకు భరోసా ఇచ్చి చైతన్య పరిచాడో అదే రెట్టింపుగా ఈ రోజు అనంతపురం నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, పార్టీ విలువలు సిద్దాంతాలు, తప్పకుండా ఆచరణ యో గం చేయడానికి అదే విధంగా ప్రజలు ఆశించే రీతిలో పార్టీ పరంగా భవి ష్యత్తులో వెళ్లడానికి పార్టీ శ్రేణులు

బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్ర మంలో ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు సాలర్ బాషా, దేవళ్ల మురళీ, డిష్ నాగరాజు, నటేష్‌చౌదరి, నారాయణ స్వామి యాదవ్, రాజారావు, సుధాకర్ యాదవ్, బొమ్మినేని శివ, డైమండ్ రఫి, వన్నూరప్ప, మార్కెట్ మహేష్, గోపాల్‌గౌడ్, జేయం బాషా, బంగి నాగ, ముక్తియార్, సతీష్, అన్వేష్, పని, సుజన్, రఘు, నాని, చరణ్, యువత, పార్టీ అనుబ ంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జెఎల్ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

అనంతపురం అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యంగ్‌డైనమిక్ లీడర్, యువగళం సారధి, యూత్ ఐకాన్, పీపుల్స్ లీడర్ నారాలోకేష్ పుట్టిన రోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎఎల్ మురళీ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకి ముఖ్య అతిథిగా సీనియర్ రాష్ట్ర నాయకులు గడ్డం సుబ్రహ్మణ్యంచే అర్బన్ బ్యాంకులో కేక్‌కట్ చేసి యువత ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం జరిగి ంది. అందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు బ్రెడ్లు పంపి ణీ చేయడం, కురుగుంటలోని అంద వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం, దుస్తుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేయడం జరిగింది. మా నాయకుడు ఆయురారోగ్యాలతో పది కాలాల పాటు ప్రజలకు సేవ చేయాలని రైల్వే ఫీడర్ రోడ్డులో గణపతి దే వాలయంలో పూజలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్యా ంక్ డైరెక్టర్ దేరంగుల వెంకటాద్రి వి.జి.లోక నాథ్ మణి సుబ్ర హ్మ ణ్యం, ఎన్‌బికె.ఫ్యాన్స్ అధ్య క్షు లు శ్రీధర్ రాయల్, అనిల్‌నాయుడు, సునీల్ రాయల్, శంకర్ నారాయణ, ఉదయ్‌కుమార్, మహ్మద్ ఖాజా, అకుల్ యాదవ్, నారాయణ రాయల్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

కేక్‌కట్ చేస్తున్న దృశ్యం

నా స్టార్ క్యాంపెయినర్లు ప్రజలే..!

(మొదటి పేజీ తరువాయి) ఇవ్వడం జరిగిందన్నారు. 66.34 లక్షల మంది పింఛన్ లబ్ధిదారులు నేడు రాష్ట్రంలో ఉండగా అందులో 43.70 లక్షల మంది మహిళలే ఉన్నారని మొత్తం 84,730 కోట్లలో 56వేల కోట్ల రూపాయలు వారికి ఇస్తున్నామన్నారు. చిరు వ్యాపారాలు చేసుకోవడానికి జగనన్న వడ్డీలేని రుణం 2,610 కోట్లు, చేదోడు కింద 404 కోట్లు ఇచ్చామని సీయం జగన్ వివరించారు. గతంలో ఈ తరహాలో ఏ ప్రభుత్వమూ ఆలోచన చేయలేదన్నారు. గతంలోనూ ఇదే బడ్జెట్ ఇదే రాష్ట్రమని మారింది కేవలం సీయం మాత్రమేనని అప్పుల గ్రాఫ్ రేట్ గతంతో పోల్చితే ఇప్పుడు గ్రాఫ్ రేట్ తక్కువేనన్నారు. గతంలో మంచి ఎందుకు జరుగలేదో ఆలోచించాలన్న జగన్ గతంలో దోచుకోవడానికి, దాచుకోవడానికి తినడానికే సరిపోయిందని గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా గమనించాలన్నారు.

మేనిఫెస్టోనే కనబడకుండా చేసిన ఘనత చంద్రబాబుది : 2014 ఎన్నికల ముందు చంద్రబాబు ద్వాక్రా పొదుపు సంఘాల మహిళల రుణాలు మాఫీ చేస్తామని ఎవ్వరూ డబ్బులు కట్టవద్దని చెప్పిన పెద్ద మనిషి అధికారంలోకి వచ్చిన తరువాత హామీను విస్మరించి మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేసి కనబడకుండా చేశాడని ఎద్దేవా చేశారు. అక్టోబర్ 2016 నుండి సున్నా వడ్డీ రద్దు చేశాడని అప్పుడు 14,205 కోట్లు ఉన్న మహిళా సంఘాల రుణాలు నేడు 25,500 కోట్లకు పెరుగాయన్నారు. చంద్రబాబు మోసంతో స్వయం సహాయక ఏ,బి గ్రేడ్ సంఘాలు 19శాతానికి పడిపోగా నేడు 91 శాతానికి చేరాయన్నారు. పొదుపు సంఘాలు చంద్రబాబు పాలనలో మోసానికి గురయ్యాయని నేడు 99.83 శాతం రుణాల రికవరీలు జరుగుతున్నా యన్నారు. నామినేటెడ్ పదవుల్లో 50శాతం మహిళలకు హక్కు కల్పిస్తూ చట్టం తీసుకొచ్చామని మహిళలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి తమ ప్రభుత్వం చేయూతనిచ్చిందన్నారు. మహిళల భద్రతపై దృష్టిపెట్టి గ్రామ వార్డు సచివాలయాల్లో మహిళా పోలీసులను నియమించడమే కాకుండా దిశ యాప్‌ను మహిళలకు రక్షణ కవచంగా తెచ్చామని నేడు 1.46 కోట్ల మంది మహిళల మోబైల్ ఫోన్లలో దిశ యాప్ ఉందన్నారు.

దేశం, రాష్ట్రం బాగుందంటే అక్కడ క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్, అక్షరాస్యత పెరుగుదల, ఆదాయంలో వృద్ధి, భద్రత ప్రామాణికాలని దేశ చరిత్రలో జరుగని విధంగా రాష్ట్రంలో గతంలో ఎన్నడూ చూడని విధంగా మహిళా సాధికారతకు ప్రభుత్వం దన్నుగా నిలుస్తూ సంక్షేమంలో ఇతర రాష్ట్రాలకు దిక్సూచిగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీచరణ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ముత్యాల నాయుడు, పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీలు వై.శివరామిరెడ్డి, మంగమ్మ, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్యేలు మాలగుండ్ల శంకర్‌నారాయణ, అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వై.వెంకట్రామిరెడ్డి, ఏపీఐఐసీ ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ముఖ్యమంత్రి ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తలశిల రఘురాం, ప్రభుత్వ విద్యాశాఖ సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, ఏడీసీసీ బ్యాంకు ఛైర్ పర్సన్ లిఖిత, ఆర్డీసీ జోనల్ ఛైర్మెన్ మాల్యవంతం మంజుల, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి, అనంత నగర పాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, డీఆర్‌డీఏ పీడీ నరసింహారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, ఆర్డీఓ శ్రీనివాసులురెడ్డి, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, ఎంపీడీఓ అమృత్‌రాజ్, వైఎస్సార్‌సీపీ యువనేతలు వై.ప్రణయ్‌రెడ్డి, వై.భీమరెడ్డి, సర్పంచ్ మీనుగ లలిత, వైస్ సర్పంచ్ జి.వన్నప్ప, ఎంపీపీ యం.నరసింహులు, వైస్ ఎంపీపీ వై.శ్రీనాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, పీఏసీఎస్ ఛైర్మెన్ వడ్ల షేక్షావలి, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు : కాగా ఆసరా కార్యక్రమం సందర్భంగా సభా వేదిక వద్ద జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అమ్మ తొలి దైనం సామాజిక సాంస్కృతి స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపకులు పోలీస్ కమ్యూనికేషన్ ఎస్ఐ పాటిల్ రాజశేఖర్ ఆధ్వర్యంలో చిన్నారుల శాస్త్రీయ భరత నాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జగన్‌పై రాసిన పాటలకు సంస్థ విద్యార్థులతోపాటు వివిధ మండలాల కేజీబీవీల్లోని విద్యార్థినులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నారు. సభ ప్రారంభానికి ముందు ఈ సాంస్కృతిక, జానపద నృత్య ప్రదర్శనలు దాదాపు గంటన్నరపాటు కొనసాగాయి.

పోలీసు మయంగా మారిన ఉరవకొండ : సీయం జగన్ రాక సందర్భంగా పట్టణంలోని హెలిప్యాడ్ ఏర్పాటు చేసిన జూనియర్ కళాశాల ప్రాంతం మోదలు శివారు జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన సభా వేదిక వరకు అడుగుకో పోలీసుతో ఉరవకొండ పట్టణం పోలీసు మయంగా కనిపించింది. డీఐజీ అమ్మిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్పీ అన్బురాజన్ నేతృత్వంలో 3వేల మందికిపైగా పోలీసులు సీయం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా బందోబస్తు నిర్వహించారు. కాగా ట్రాఫిక్ ఆంక్షలతో ప్రయాణీకులతోపాటు కార్యక్రమానికి హాజరైన మహిళలు కాస్త ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది.

ఉరవకొండలో సీఎం సభ గ్రాండ్ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి) ప్రసంగం గంటపాటు కొనసాగించి ప్రజలను ఆకట్టుకున్నాడు. ఉరవకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి తన ప్రసంగంలో ఉరవకొండ అభివృద్ధికి అడిగిన వాటిపై కూడా సీఎం స్పందించి వరాలు గుప్పించాడు. ఇదే సమయంలో సీఎం సభలో ఉరవకొండలోని వైసీపీగ్రూపు బయటపడ్డాయి. ఒకవైపు శివరామిరెడ్డి వర్గీయులు, మరోవైపు విశ్వేశ్వర్‌రెడ్డి వర్గీయులు పోటాపోటీగా నినాదాలు చేశారు. సీఎం సభ తర్వాత హెలీ ప్యాడ్ వద్ద దాదాపు రెండు గంటల సేపు అనంతపురం జిల్లాలోని వైకాపా నాయకులను, ఎంపిలు, ఎమ్మెల్యేలను వేరువేరుగా కలుసుకుని వైసిపి అభ్యర్థులు గెలుపే ధ్యేయంగా పనిచేయాలని అసమ్మతితో ఉన్న వారిని కలుపుకుని వెళ్లాలని, కార్యకర్తలను పట్టించుకోవాలని సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యేపై విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డిలకుప్రత్యేక క్లాస్ పీకినట్లు తెలిసింది. ఉరవకొండలో వైసిపి గెలపే ధ్యేంగా పనిచేయాలని, గ్రూపు రాజకీయాలు వీడనాడకపోతే చర్యలు తప్పవని వారికి సీఎం జగన్ హెచ్చరించినట్లు తెలిసింది. కాగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మ ంగళవారం అనంతపురం జిల్లాలో ఉదయం 11:35 గంటలకు ఉరవకొండలోని వేదిక వద్దకు వచ్చారు. 11:45 గంటలకు వేదికపై ఆసీనులు అయ్యారు. 11:55 గంటలకు ఉరవకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి సభలో మాట్లాడారు. 12:22కు సీఎం జగన్ తన ప్రసంగాన్ని ప్రారంభించి 1:10కి ముగించారు. పుట్టపర్తికి ఉదయమే ప్రత్యేక విమానంలో వచ్చారు. పుట్టపర్తి విమానాశ్రమంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీధర్‌రెడ్డి, కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, డాక్టర్ తిప్పేస్వామి తదితరులు సీఎంకు స్వాగతం పలికారు. పుట్టపర్తి నుంచి ప్రత్యేక హెలీక్యాప్టర్‌లో ఉరవకొండ వద్దకు వచ్చారు. ఉరవకొండ శివారు ప్రాంతంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌లో జిల్లా ఇన్‌చార్జ్ మ ంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేవ్వర్‌రెడ్డి, మంత్రులు ముత్యాల నాయుడు, ఉషాశ్రీ చరణ్ తదితర ఎంపిలు ఎమ్మెల్యేలు, ఇతర నేతలు సీఎంకు ఘన స్వాగతం పలికారు. హెలీప్యాడ్ వద్ద నుంచి బహిరంగ సభ ఏర్పాటు చేసిన వేదికప్రత్యేక బస్సులు సీఎం వచ్చారు. సీఎం ప్రయాణించిన వాహనంలోని ప్రజాప్రతినిధులు వేదిక మధ్యకు వచ్చారు. బహిరంగ సభలో ఉరవకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ విశే ్వశ్వర్‌రెడ్డి మాత్రమే ప్రసంగించారు. వైసీపీ ప్రభుత్వంలో ఉరవకొండకు ఎంత మేలు జరిగిందని, నాలుగేళ్ల కాలంలో వర్షాలు సమృద్ధిగా రావడం వల్ల బోర్లలో నీళ్లు ఎ క్కడ చూసినా ఉన్నాయని వివరించారు. ఎమ్మెల్యే కేశవ్‌పై తీవ్రస్థాయిలో మండి పడ్డారు. గెలిచినప్పటి నుంచి ఎప్పుడు నియోజకవర్గంలో ఉండడని సైబీరియన్ పక్షుల తరహాలో కేశవ్ ఎప్పుడో నియోజకవర్గానికి వచ్చి వెళ్తున్నాడని విశ్వేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సీఎం జగన్ ప్రసంగానికి ప్రజలు నుంచి మంచి స్పందన లభించింది. అదే విధంగా ప్రతిపక్ష పార్టీల కుట్రలు కుతంత్రాలు చేసే స్టార్ క్యాంపెయినర్‌లుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్, రామామోజీ రావు, రాధాకృష్ణ, టీవీ 5లు ఉన్నాయని, నాకు మాత్రం ప్రజలే స్టార్‌క్యాంపెయిన్‌లు అని సీఎం వివరించినప్పుడు సభికుల నుంచి మంచి స్పందన లభించింది. ఉరవకొండలో సభ ముగిసిన తర్వాత సీఎం హెలీప్యాడ్ వద్దకు వెళ్లారు. అక్కడ జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా నేతలతో సీఎం ప్రత్యేకంగా మాట్లాడినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపి తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, శంకర్‌నారాయణ, గుంతకల్లు వెంకట్రామిరెడ్డి, ఏపిఐఐసి ఛైర్మన్ గోవిందరెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, ఎమ్మెల్సీలు మంగమ్మ, రామచంద్రారెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ బోయ గిరిజమ్మ, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ సభలో సీఎం చెప్పినవన్నీ అబద్దాలే

- ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

(మొదటి పేజీ తరువాయి) తిట్టెందుకు సీఎం జగన్ తన సమయాన్ని ఖర్చు చేశారు. అధికారం పోతుందనే భయం సీఎం జగన్‌ను వెంటాడుతోందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల నుంచి జాలీ పొందేలా సీఎం ప్రసంగం ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. నిరుద్యోగి, ఇన్స్‌రెన్స్ అందని రైతు, పెంచిన విద్యుత్ ధరలతో కుదేలైన వారందరూ మా స్టార్ క్యాంపెయిన్‌లే అని కేశవ్ వెల్లడించారు. నిరుద్యోగులు మా స్టార్ క్యాంపెయినర్లే అన్నారు. 27 పథకాల రద్దుతో నష్టపోయిన దళితులందరూ మా స్టార్ క్యాంపెయినర్లే.. మృతి చెందిన డాక్టర్ సుధాకర్ నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం వరకు అందరూ టిడిపి స్టార్ క్యాంపెయినర్లే.. సీఎం జగన్ ప్రభుత్వానికి ఇక మిగిలింది నెల రోజులు మాత్రమే.. ఎన్నో హామీలిచ్చిన సీఎం జగన్ హంద్రీనీవా 36 ప్యాకేజీ ఏం చేశారు, బైరవాని తిప్ప ప్రాజెక్టు, పేరూరు ప్రాజెక్ట్ ఏం చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన ప్రశ్నించారు. ఉరవకొండలో తీసుకొచ్చిన మెగా డ్రిప్ ప్రాజెక్ట్ ఏం చేశారు. మాది నీటి కోసమే ఈ పోరాటం అని ఎమ్మెలే కేశవ్ అన్నారు.

కియాతో మేము ఉద్యోగులు తెస్తే.. వారిని తరిమి కొట్టడమే మీ విధానం..

వైసీపీ ఉరవకొండ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డిపై పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీవు జనం కోసం మాట్లాడుతున్నావా.. జగన్ కోసం మాట్లాడుతున్నావా..? అని పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. నా పేరు పెట్ట అన్నావు నేను వలస పక్షి అయితే.. నీవు వసూళ్ల పక్షా..? నిత్యం ప్రతిధీ వసుల్లే నీ నైజం అంటూ విశ్వేశ్వర్‌రెడ్డిని ప్రశ్నించారు. విశ్వేశ్వర్‌రెడ్డి అన్ని అబద్దాలు చెప్పేందుకు సిగ్గు కావడం లేదా అని ఆయన ప్రశ్నించారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు ఐక్య ఉద్యమాలే శరణ్యం

- మాదిగల మహా సమ్మేళనం పోస్టర్లను విడుదల చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు

పామిడి, జనవరి 23 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఐక్య ఉద్యమాలే శరణ్యమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు పేర్కొన్నారు. ఈనెల 31న అనంతర పురం లోని అంబేద్కర్ భవనం నందు జరుగనున్న మాదిగల మహాసమ్మేళనం పోస్ట ర్లను మంగళవారం ఆసంఘం రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు విడులద చేశా రు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ప్రారం భమై 29 ఏళ్ళు పూర్తైందని ఈక్రమంలో అనేకమంది మాదిగలు అమరు లైనారని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర పాలకుల నిర్లక్ష్యం కారణంగానే పార్ల మెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందలేదని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ మాదిగల సంక్షేమానికి పాటుపడు తా మని ఎన్నికల్లో హామీలను గుప్పించి మాదిగల ఓట్లతో గద్దెనెక్కిన కేంద్ర రాష్ట్ర పాలకులు ఆధిశగా చర్యలు చేపట్టకపోగా మాదిగలను అణచివేతకు గురి చే స్తూ కేవలం ఓటుబ్యాంకుగా ఉపయోగించుకున్నారని విమర్శించారు. వర్గీక రణతోనే మాదిగలకు న్యా యం జరుగుతుందని అందుకు మాది గలంతా ఐక్య ఉద్యమాలకు సిద్ధ ం కావాల్సిన అవసరం ఎం తైనా వుందన్నారు. పోరాటాల ద్వా రనే హక్కుల సాధన సాధ్య మవు తుందని తెలియజ ేస్తూ రాష్ట్రం లోని మాదిగల్లో సామా జిక, రాజకీయ రంగాల్లో చైతన్య ం తీసుకొస్తున్నామన్నారు. అనంతపురంలో జరుగుతున్న మాదిగల మహా సమ్మేళ నంకు మాదిగలంతా పెద్దఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని సాకే ఓబులేసు పిలుపునిచ్చారు. ఈకా ర్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయ కులు గంగాధర్, గణేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

.పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సాకే ఓబులేసు.

విద్యుఘాతంతో మృతి చెందిన రామకృష్ణ కుటుంబానికి తక్షణ సహాయం

పామిడి, జనవరి 23 ప్రభాతవార్త

మండల పరిదిలోని నీలూరు గ్రామానికి చెందిన రామకృష్ణ విద్యుదాఘా తాని గురై చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందటంతో గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ బెల్లాల ప్రమీలమ్మ, వైసీపీ కిసాన్‌సెల్ జిల్లా సంయుక్త కార్యదర్శి బెల్లాల రమణారెడ్డి మృతుని తల్లి పక్కీరమ్మకు వైఎస్ఆర్ భీమా పథకం తక్షణ సహాయం కింద రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వైఎస్ఆర్ భీమా పథకంలో సభ్యులు కావటంతో మృతుని కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.10 వేలను అందజేశామని త్వరలోనే ప్రభుత్వం నుండి రూ.90 వేల ఆర్థిక సహాయం నామిని బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. వైఎస్ఆర్ భీమా పథకంలో ఇన్సూరెన్స్ చెల్లించటం ద్వార ఎలాంటి ప్రమాదం జరిగినా ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందుతుందని తెలియ జేశారు. మృతుడు రామకృష్ణ బీమా ఇ న్సూరెన్స్‌ను చెల్లించటం ద్వా ర ఆయన కుటుంబానికి ప్రభు త్వం నుండి ఆర్థిక సహాయం అందుతుందని వెల్లడించారు ఈకార్యక్రమంలో ఉపస ర్పంచు జయన్న, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ షాను, వార్డు వాల ంటరీ హరినాథ్‌రెడ్డి, బాబు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని బార్యకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న దృశ్యం

కుందుర్పిలో 9వ అట్రామారతాన్ రన్ ప్రారంభం

సమావేశంలో మాట్లాడుతున్న మాంచో ఫెర్రర్,విశాల ఫెర్రర్,జూన్ మ్యాన్‌వల్

అనంతపురం క్లాక్‌టవర్,జనవరి 23,ప్రభాతవార్త: కుందుర్పిలో 9వ అట్రామారతాన్ రన్ ప్రారంభమైంది.ఆర్డీటి పిడి మాంచో ఫెర్రర్,మహిళా సాధిరిత డైరెక్టర్ విశాల ఫెర్రర్,అట్రామారతాన్ వ్యవస్థాపకులు జున్ మ్యాన్‌వాల్,తిప్పేస్వామిలు పాల్గొన్నారు.మాంచోఫెర్రర్ మాట్లాడుతూ ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ కోసం నిర్మించిన దేవాలయం కుందుర్పి చాలా ప్రత్యేకమైన దని అన్నారు.కార్యక్రమ నిర్వహన కమిటీ సభ్యులందరూ విజయవంతంగా నిర్వహజస్తున్నారు.తోమ్మిదేళ్ల క్రితం నేను పరుగు ప్రారంభించానని ఇప్పుడు 67 మంది స్పానిస్ రన్నర్‌లు,65 మంది ఇండి యన్ రన్నర్స్‌తో సహా 132 మంది రన్నర్స్ అయ్యారని జూన్ మ్యానివల్ చెప్పారు.విశాల ఫెర్రర్ మాట్లాడుతూ రన్ మరియు మిటింగ్‌ను విజయవం తంగా ఏర్పాటు చేసిన కుందిర్తి మరియు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ధన్యవాదాలు ఈ కార్యక్ర మంలో ఆర్డిటీ డైరెక్టర్లు సాగర్ మూర్తి,నిర్మల్ కుమార్, సిర్రప్ప, రాజశేఖర్,రఫీక్,స్పార్ట్స్ డైరెక్టర్ సాయి కృష్ణ,నాగప్ప తదితరులు పాల్గొన్నారు.కుందుర్పి గ్రామం నుండి సాయంత్రం 5 గంటలకు ప్రారంభమైన పరుగు నెడు మధ్యహ్నం బత్తలపల్లికి చేరుకుంటుంది.

26 నుంచి జిల్లాలో రాజ్యాంగ జాగృతి జాతా సంచారం

- అధికారుల సభలో జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా

బళ్లారి, జనవరి23, ప్రభాతవార్త; రాజ్యాంగం ఆశయలను జన సామాన్యులకు తెలిపే ఉద్దేశ్యంతో రాజ్యాంగ జాగృతిజాతా ర్యాలీ ప్రదర్శన జిల్లాలో ఈనెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 23వ తేదీ వరకు జరగనున్నట్లు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా తెలిపారు. జిల్లాధికారి కార్యాలయంలోని సభా భవనంలో మంగళవారంనాడు వర్చువల్ విధానం ద్వారా జిల్లా, తాలూకా స్థాయి అధికారులతో సభ జరిపి మాట్లాడిన ఆయన 26వ తేదీన గణతంత్ర దినోత్సవంనాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర విమ్స్ క్రీడా మైదానంలో రాజ్యాంగ జాగృతి జాతాకు శ్రీకారం చుడతారని చెప్పారు. జిల్లాలోని మొత్తం 100 గ్రామ పంచాయతీలతో పాటు స్థానిక సంస్థలు గల గ్రామాలకు జాతా సంచార మార్గం నక్ష తయారు చేసి జాతాలో పాల్గొన్న వారికి వసతి, భోజన ఏర్పాట్లు, రక్షణ వ్యవస్థ సిద్ధం చేసినట్లు, నిర్ణీత తేదీ, సమయంలోగా కార్యక్రమం విజయవంతంగా జరిగేలా చూడాలని అధికారు లకు సూచించారు. నగరసభ, పురసభ, పట్టణ పంచాయతీ, గ్రామ పంచాయతీల పరిధిలో జాతా వెళ్లే సందర్భంలో సంబంధిత తహసీల్దార్‌లు, తాలూకా పంచాయతీల ఈ.ఓ.లు, ఆయా స్థానిక సంస్థల అధికారులు, గ్రామ పంచాయతీల పీడీవోలు రాజ్యాంగ జాగృతి జాతా జయప్రదంగా సంచరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భారత రాజ్యాం గానికి సంబంధించి జిల్లాలోని ప్రతి తాలూకాలో స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు ఏర్పరిచి, జాతా ఆయా తాలూకాల్లో ప్రవేశించినప్పుడు పోటీల్లో పాల్గొన్న విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రదానంతో పాటు ప్రశస్తి అందజేసి ప్రోత్సహించడం జరుగుతుందని చెప్పారు. సార్వజనికులకు రాజ్యాంగం గురించి జాగృతి పరిచేందుకు ఈ జాతా జిల్లావ్యాప్తంగా ఈనెల 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 23వ తేదీవరకు కొనసాగుతుందన్నారు. సభలో జెడ్పీ సీఈఓ రాహుల్ శరణప్పసంకనూరు, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ సతీష్‌లు మాట్లాడారు. సభలో జిల్లా, తాలూకా స్థాయి వివిధ ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో సబలురై ముందడుగు వేయాలి,

సభలో ప్రసంగిస్తున్న జిల్లాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా

మహిళలకు వాహనాల డ్రైవింగ్ శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రాహుల్‌శ

04ATP23_04ATP23.qxd 23-01-2024 PM 11:02 Page 1

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రపంచంలోనే గొప్ప ప్రజాస్వామ్యవాది..!

- పార్టీ కండువా వేసుకుంటేనే సంక్షేమ ఫలాలంటే టీడీపీలో కేశవ్ కూడా మిగలడు - కళ్ళుండి చూడలేని కబోదులు ప్రతిపక్ష పార్టీలు, చంద్రబాబు అనుకూల మీడియా - కరువు వచ్చినా జగన్ ఉన్నారన్న ధైర్యం రైతులు, ప్రజల్లో నేడు కనబడుతోంది - కుంభకర్ణుడిగా నిద్రపోయి ఎన్నికలొస్తున్నాయని ఇప్పుడు కేశవ్ బయటికొచ్చాడు - వైఎస్సార్ ఆసరా బహిరంగ సభలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, జనవరి 23 ప్రభాతవార్త

ప్రపంచంలోనే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గొప్పమానవతా వాదని పార్టీలు, రాజకీయాలు చూడకుండా కేవలం అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. వైఎస్సార్ ఆసరా 4వ విడత సాయాన్ని బటన్ నొక్కి స్వయం సహాయక సంఘాల సభ్యులైన మహిళల బ్యాంకు ఖాతాల్లోకి ఆర్థిక సాయాన్ని జమ చేయడానికి ఉరవకొండ శివారులో జరిగిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రాగా సభలో ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పార్టీ కండువాలు వేసుకుంటేనే సంక్షేమ పథకాలు వర్తిస్తాయని కేశవ్, చంద్రబాబులా జగన్ వ్యవహరించి ఉంటే నేడు టీడీపీలో స్థానిక ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కూడా మిగిలేవాడు కాదన్నారు. రాజకీయం ఎన్నికల సమయంలో మాత్రమే చేయాలని జగన్ చెబుతారని అందుకే నేడు పచ్చ, ఎర్ర, గులాబీ కండువాలు వేసుకున్న వారికి కూడా సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఉరవకొండ నియోజకవర్గానికి వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా 3వేల కోట్ల రూపాయలు ప్రజలకు నేరుగా చేరగా మరో వెయ్యి కోట్లతో భవనాలు, రోడ్లు, ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. గత 2017 ఫిబ్రవరిలో జగన్ ఉరవకొండలో ఇంటిస్థలాల కోసం జరిగిన మహాధర్నాలో పాల్గొన్నారని దివంగత వైఎస్సార్ కొన్న భూమిలో పట్టాలివ్వాలని డిమాండ్ చేయగా ఆ తరువాత 2019 ఎన్నికలకు ముందు కేశవ్ ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకోవడానికి 14 సర్వే నంబర్లతో ఎందుకూ పనికిరాని చిత్తుకాగితాలను పట్టాలంటూ పంచి లబ్దిదారులను మోసం చేశాడన్నారు.

అమరావతిలో రాజధాని వస్తుందని భూమికొన్న కేశవ్‌కు పేదల కష్టాలు ఎలా తెలుస్తాయని ఎద్దేవా చేశారు. నాలుగున్నరేళ్ళు కుంభ కర్ణుడి నిద్ర చేసిన కేశవ్ ఇప్పుడు ఎన్నికలొస్తున్నాయని బయటకొస్తున్నాడని విమర్శించారు. ఉరవకొండ ప్రాంతం సుభీక్షంగా ఉండన్న విశ్వేశ్వరరెడ్డి భూ గర్భ జలాలు గణనీయంగా పెరిగి కృష్ణ, గుంటూరు మాదిరి చేయిపెడితే నీళ్లు తగులుతున్నాయన్నారు. ఈ ఏడాది కరువు వచ్చినా మా జగన్ ఉన్నాడన్న నమ్మకం రైతులు, ప్రజల్లో ఉందని అందుకే ఎక్కడా ఆత్మహత్యలు లేవన్నారు. చంద్రబాబు రుణమాఫీ పేరుతో మహిళలను మోసం చేయగా నేను విన్నాను..నేను ఉన్నానని మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్య మంత్రి జగన్ వైఎస్సార్ ఆసరా ద్వారా నాలుగు విడతల్లో 25వేల కోట్ల రూపాయలు అందించారన్నారు. మహిళలను మహరాణులను చేసి వివిధ పథకాల ద్వారా వారి కుటుంబాల్లో వెలుగులు నింపుతుంటే ప్రతిపక్ష పార్టీలు, చంద్రబాబు అనుకూల మీ డియా కళ్లుండి చూడలేని కబో దులుగా విమర్శలు చేయడమే కాకుండా బురదచల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు.

మాట్లాడుతున్న ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన విశ్వేశ్వరరెడ్డి: ఉరవకొండ నియోజకవర్గంలో వివిధ సమస్యలను మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ఆసరా సభ ద్వారా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. జీడిపల్లి రిజర్వాయర్ ముంపు బాధితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద సాయం విడుదల చేయాలని, హంద్రీనీవా ద్వారా చెరువులకు నీళ్ళు వదిలే కాలువకు భూములు కోల్పోయిన లత్తవరం గ్రామ రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని, హంద్రీనీవా కాలువ డిస్ట్రిబ్యూటరీలు, పిల్లకాలువలు పూర్తిచేసి 75 వేల నుంచి లక్ష ఎకరాలకు సాగునీటిని అందించాలని, ఉరవ కొండలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు శాశ్వత భవనాలు నిర్మించడానికి స్థలం, నిధులు మంజూరు చేయాలని, పట్టణంలో పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపర్చడానికి డ్రైనేజీను నిర్మించడానికి 9.5 కోట్ల రూపాయలు మంజూరు చేయాలన్నారు. జగనన్న కాలనీలు, పట్టణంలో మంచినీళ్ళ కోసం ఓహెచ్‌ఎస్ ఆర్‌ల ను నిర్మించడానికి 5 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని, పెన్నహోబిళ లో బీసీ సంక్షేమ వసతిగృహాన్ని నిర్మించాలని కోరారు.

అక్కడికక్కడే నిధులు మంజూరు చేసిన సీయం జగన్: సభలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పలు సమస్యలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగనోమహన్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన అక్కడికక్కడే వాటి పరిష్కారానికి దాదాపు 200 కోట్ల రూపాయలు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. జీడిపల్లి ముంపు బాధితులకు ఆర్థిక సాయం అందించే ఆర్‌అం డ్‌ఆర్ ప్యాకేజీ పనులకు స్పీడ్ పెంచుతామంటూ 88 కోట్లు విడుదలకు సీయ ం అంగీకారం తెలిపారు. హంద్రీనీవా కాలువ డిస్ట్రిబ్యూటరీలు, పిల్లకా లువల నిర్మాణం, భూసేకరణకు 68 కోట్ల రూపాయలు పెన్నహోబిళం లో బీసీ బాలుర గురుకులం ఏర్పాటుకు 33 కోట్ల రూపాయలు, ఉరవకొండ, గుంతకల్లు నియోజకవర్గంలో12 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల నిర్మాణానికి 21 కోట్ల రూపాయలు మంజూరు చేస్తున్నట్లు సీయం ప్రకటించారు.

అడుగడుగునా ఎమ్మెల్యేకు బ్రహ్మరథం

- 193 చెరువులను హంద్రీనీవా జలాలతో నింపడమే లక్ష్యం - ఎమ్మెల్యే దుద్దుకుంట

ఓబుళదేవరచెరువు, జనవరి 23, ప్రభాతవార్త : పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులకు నీటితో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి రైతు కళ్లలో ఆనందం చూడడమే తన లక్ష్యం అని ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ప్రజలకు స ్పష్టం చేశారు. మంగళవారం 6వ రోజు ఓడిసి మండలం బాలప్పగారిపల్లి నుంచి పాదాయత్ర ప్రారంభమై కొండకమర్ల వరకూ సాగిం ది. పాదయాత్రలో ఎమ్మెల్యేకు ప్రతి గ్రామంలోనూ మహిళలు మంగళ హారతులు పట్టారు. స్థానిక వైసిపి నాయకులు పూలమాలలు వేసి బాణా సంచాపేల్చుతూ, డప్పువాయిద్యాలతో అపూర్వస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గంలోని అన్ని చెరువు లను నింపే బృహత్ కార్యక్రమానికి జగనన్న సారధ్యంలో మీ ముద్దుబిడ్డ శ్రీధర్‌రెడ్డి శ్రీకారం చుట్టాడన్నారు. 2024 ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 193 చెరువులను హంద్రీనీవా జలాలతో నింపి చిరకాల వాంచను నెరవేర్చుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. పాదయాత్రలో ఎంపీపి పర్వీన్ భాను, జడ్పిటిసి దామోదర్‌రెడ్డి, కన్వీ నర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కోళ్ల క్రిష్ణారెడ్డి, మార్కె ట్ యార్డ్ చైర్మెన్ శ్రీనివా సరెడ్డి, మండల పరిశీలకులు భాస్కర్‌రెడ్డి, అగ్రి బోర్డు చైర్మె న్ లక్ష్మిరెడ్డి, మైనార్టీ నాయ కులు షామీర్ బాష, సర్పంచ్ మాకం వెంకటరమ ణప్ప, ఎంపీటిసి కేశప్ప, నాయకులు భారతి సిమెంట్ రఫి, డీలర్ ఆశ్వర్థరెడ్డి, ప్రభాకర్‌నాయుడు, చెన్నారెడ్డి, డీలర్ రమేష్, చంద్రమౌళి నాయుడు, బాలునాయక్‌తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

: వైసిపి శ్రేణులతో కలిసి పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే

పొదుపు సంఘాల మహిళలకు నాలుగవ విడత వైఎస్ఆర్ ఆసరా పంపిణీ

శ్రీసత్యసాయి జిల్లా,
జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 28,127 పొదుపు సంఘాలలోని 2,77,571మంది మహిళలకు రూ.215.63 కోట్లు నాలుగవ విడత వైఎస్ఆర్ ఆసరా మొత్తాలను పంపిణీ చేసినట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ బహిరంగ సభలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహణ్ రెడ్డి బటన్ నొక్కి డ్వాక్రా మహిళలకు వైఎస్ఆర్ ఆసరా పంపిణీ చేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ నందు కలెక్టర్ అరుణ్‌బాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైఎస్ఆర్ ఆసరా పథకం వల్ల మహిళా సాధికారత మరింత మెరుగుపడి గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల యొక్క ఆర్థిక పురోబివృద్ధికి దోహదపడుతుందన్నారు. మహిళలు సృష్టించుకునే వ్యాపార, జీవనోపాది అవకాశాలకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంను ఉపయోగించుకొని మరింత అభివృద్ధి చెందాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

ప్రత్యేక ప్రసారంను వీక్షిస్తున్న దృశ్యం

డ్వాక్రా మహిళలకు మెగా చెక్‌ను అందిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

పరిటాల రవి 19వ వర్ధంతికి భారీగా ఏర్పాట్లు

- స్వయంగా పర్యవేక్షించిన మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ - వేంకటాపురంలో పెద్ద ఎత్తున వర్ధంతి కార్యక్రమం - భారీగా అన్నదానానికి శ్రీకారం చుట్టిన పరిటాల కుటుంబం

ఏ ర్పాట్లను పర్యవేక్షిస్తున్న మాజీ మంత్రి పరిటాలసునీత, శ్రీరామ్‌లు

అనంతపురం, జనవరి 23 ప్రభాతవార్త బ్యూరో

.పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న దివంగత నేత, మాజీ మంత్రి పరిటాల రవీంద్ర 19వ వర్ధంతికి రామగిరి మండలం వెంకటాపురంలో భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. ప్రతియేటా వర్ధంతి సందర్భంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా పరిటాల ఘాట్‌ను ప్రత్యేకంగా తెప్పించిన పూలతో అలందంగా అలంకరిస్తారు. అలాగే వేలాది మందికి అన్నదానం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరిటాల రవి మరణించి 19 ఏళ్లు అవుతున్నాప్పటికీ, ప్రజల గుండెల్లో ఆయన ఇప్పటికీ జీవించే ఉన్నారని అన్నారు. అందుకే ప్రతి యేటా వర్ధంతికి భారీ స్థాయిలో అభిమానులు తరలివచ్చి ఆయన ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారని తెలిపారు. ప్రజలు మాపై చూపిస్తున్న ప్రేమ, తమపై మరింత బాధ్యత పెంచుతోందన్నారు. ఈ ఏడాది వర్ధంతిని అన్ని మండల కేంద్రాల్లో నిర్వహించుకున్న తర్వాత వెంకటాపురం రావాలని వారు విజ్ఞప్తి చేశారు. టిడిపి నాయకులు, పరిటాల అభిమానులు వేలాదిగా తరలివస్తున్న నేపథ్యంలో అందుకు తగిన విధంగా ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు.

మంత్రి పెద్దిరెడ్డికి ఘన స్వాగతం పలికిన డాక్టర్ బత్తల హరి ప్రసాద్

కదిరి, జనవరి 23 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మంగళవారం కదిరి పర్యటనకు వచ్చిన సందర్భంగా వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర బిసి విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరి ప్రసాద్, డాక్టర్ బత్తల వెంకటరమణల ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. బత్తల హరి ప్రసాద్ నివాసం వద్ద పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చుతూ పూల వర్షం కురిపిస్తూ మంత్రికి స్వాగతం పలికారు. ఈసందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. కదిరి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా మైనార్టీకి చెందిన మగ్బుల్ అహ్మద్‌కు అధిష్టానం నియమిం చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో అభ్యర్థి విజయానికి సమిష్టిగా పనిచేసి భారీ మెజార్టీతో మగ్బుల్ అహ్మద్‌ను గెలిపించాలన్నారు. పార్టీ కోసం పని చేసే వారికి భవిష్యత్తులో మంచి గుర్తింపు ఉంటుందన్నారు.

మాజీ సర్పంచును పరామర్శిస్తున్న మంత్రి

మంత్రికి స్వాగతం పలుకుతున్న డాక్టర్ బత్తల హరి ప్రసాద్

మాజీ సర్పంచును పరామర్శి ంచిన మంత్రి : వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర బిసి విభాగం నాయకులు డాక్టర్ బత్తల హరి ప్రసాద్ తండ్రి మాజీ సర్పంచు బత్తల వెంకటరమణను రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మంగళవారం పరామర్శించారు. బత్తల వెంకటరమణ ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. దీంతోపాటు కదిరి నియోజకవర్గ సమన్వయ కర్త మగ్బుల్ అహ్మద్ తదితర నాయకులు ఉన్నారు.

వైకాపా కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి పెద్దిరెడ్డి

కదిరి, జనవరి 23 ప్రభాతవార్త

పట్టణంలోని కోర్టు ఎదురుగా వజ్ర భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైకాపా కార్యా లయాన్ని రాష్ట్ర విద్యుత్‌శాఖ, జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కదిరి సమ న్వయకర్త మగ్బుల్ అహ్మద్‌తో కలిసి పార్టీ కార్యాలయాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్యకర్తలు, నాయకులకు అండు బాటులో ఉండటానికి వజ్ర భాస్కర్‌రెడ్డి కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం సంతో షజంచ దగ్గ విషయమన్నారు. కలిసికట్టుగా అందరూ వచ్చే ఎ న్నికల్లో పార్టీ అభ్యర్థి మగ్బుల్ అహ్మద్ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. వజ్రభా స్కర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో పలువురు మంత్రి సమక్షంలో పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారికి మగ్బుల్ అహ్మద్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైకాపా కార్యాలయాన్ని ప్రారం భిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ముఖ్యమంత్రి సమక్షంలో వైకాపాలో చేరిన వజ్ర

కదిరి, జనవరి 23 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఉరవకొండలో వైఎస్ఆర్ నాల్గవ విడత నిధులు ఖాతాల్లో జమా చేసే కార్యక్రమానికి ముఖ్యమంత్రి మంగళవారం హాజరయ్యారు. కదిరి నియోజకవర్గానికి చెందిన వజ్రభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచం ద్రారెడ్డి సమన్వయ కర్త మగ్బుల్ అహ్మద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సమక్షంలో వైఎస్ఆర్‌సిపిలో చేరారు. పార్టీలో చేరిన వజ్రభాస్కర్‌రెడ్డికి ముఖ్యమంత్రి జగన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక మంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి బొకేను అందిస్తున్న వజ్ర

చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మహిళా సాధికారత

- వైఎస్సార్ ఆసరా సభలో కలెక్టర్ బి.గౌతమి

ఉరవకొండ,
జనవరి 23 ప్రభాతవార్త

చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో మహిళా సాధికారత జరుగుతోందని జిల్లా కలెక్టర్ బి.గౌతమి అన్నారు. సీయం వై.ఎస్. జగన్మో హన్‌రెడ్డి హాజరైన ఉరవకొండ ఆసరా కార్యక్రమ బహిరంగ సభలో కలె క్టర్ అధ్యక్ష ఉపన్యాసం చేశారు. సీయంకు మహిళలు, జిల్లా యంత్రాగం తరపున కృతజ్ఞతలు తెలిపిన కలెక్టర్ సమాజంలో సగభాగమైన మహిళల ఆర్థికాభి వృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్సార్ ఆసరాతోపాటు సున్నా వడ్డీ, చేయూత, కళ్యాణ మస్తు, షాదీతోఫా లాంటి పథకాలలను రూపొందించి విజయవం తంగా అమలు చేస్తున్నారన్నారు. మహిళా సాధికారత కోసం అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన నిధులను నేరుగా మహిళల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారని అంతే కాకుండా ఇళ్ల పట్టాలు, గర్భిణీలు, బాలింతల కోసం సంపూర్ణ పోషణ, మహిళల రక్షణకై దిశ చట్టం వంటి కార్యక్రమాలను చేపట్టి మహిళల హృదయంలో సోదర స్థానంలో నిలిచారని అన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ బి.గౌతమి

ఘనంగా నారాలోకేష్ జన్మదిన వేడుకలు

రొద్దం, జనవరి 23 ప్రభాతవార్త

నారాలోకేష్ 41వ జన్మదిన సందర్భంగా పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకుని కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఉదయం నుం డే మండల నాయకులు, కార్య కర్తలు నందమూరి అభిమానులు తేదేపా పార్టీ కార్యాలయం చేరుకు ని నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ వక్తలు మాట్లాడుతూ.. తేదేపా కార్యకర్తలు రాష్ట్ర ప్రజల కష్టాలు తెలుసు కొనియువగళం పాద యా త్ర కార్యక్రమం చేపట్టారని నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ప్రజలు పాద యాత్రకు సంఘీభావం తెలుపుతూ రాష్ట్ర ప్రజలు లోకేష్‌కు బ్రహ్మరథం పట్టారని కొనియాడడం జరిగింది. కార్యక్రమంలో నరహరి, రొద్దం నరసి ంహులు, చిన్నపయ్య, చంద్రశేఖర్ మురళీ ఈసీ హరీస్, ఉగ్గిరప్ప, పెట్రోల్ బంక్ కిష్టప్ప, అక్బర్, పెద్ద చిక్కలిరెడ్డి, నాగ, రామకృష్ణ, రామచంద్ర, వెంకీ సురే స్, ముత్యాలు తదితరులు ఈ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కేక్‌ను కట్ చేస్తున్న టిడిపి నేతలు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఉరవకొండ పర్యటన దృశ్యమాలిక